# దైవ నిర్ణయం

రచన:
శ్రీ పి. ఆర్. రావు

చిన్నగా వర్షం పడుతోంది. అప్పుడే వీధి లైటులు వెలిగాయి. ఆ వర్షంలో జనం పల్చగా వీధులంట తమ పనులు నిర్వహించే ఉద్దేశ్యంతో తిరుగుతున్నారు. ఆమె ఒంటిగా సందులు దాటుతూ చాల తొందరగా నడిచిపోతోంది. ఆ నడక వేగాన్ని చూస్తే ఆమె ఎవరికో భయపడుతున్నట్టు ఎవరి చేతికి చిక్కకుండా సురక్షితమైన ప్రదేశం చేరుకోవాలన్న ఆతురత కనిపిస్తున్నాయి. ఒకచోట తూలిపడబోయింది. తమాయించుకుంది. మళ్లీ అంతలోనే తొందరగా నడవసాగింది. ఆమె నెవరేనా గమనిస్తున్నారేమోనని నలువైపులా ఒకసారి చూసింది. తెలిసిన మొహం ఏదీ కనిపించలేదని తృప్తి చెందింది. తలపైన పైట కొంగు సవరించుకుంది. ఊరుదాటి చాలా దూరం వచ్చేసింది. అక్కడేమంత జనసంచారం లేదు... కాని కొంచెం దూరంలో ఒకచిన్న పాక వేసుకుని ఎవరో టీ దుకాణం పెట్టుకున్నట్టుంది. మసక దీపం వెల్తురులో ఓ నలుగురు టీ త్రాగుతూ ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. పాక ప్రక్కగా కొంచెం దూరంలో రైలుకట్ట వుంది. ఆమె పాకప్రక్కగా రైలు కట్ట చేరుకుంది.

ఆ సంధ్యవేళ, ఆ వాతావర్ణంలో, నిండు యౌవ్వనంలో ఉన్న ఆమె అలా ఒంటిగా రైలు కట్ట వేపు వెళ్ళడం, అక్కడ టీ త్రాగుతున్న వ్యక్తులలో ఉత్సాహం కలగచేసింది... వారంతా తొందరగా టీత్రాగి బయటపడ్డారు.

"ఏంరా! జనతా బండి యింకారాలేదా" అడిగేడు ఆ నలుగురిలో ఒకడైన బుడ్డమీసాల ఆసామి...

"లేదు; వీరాస్వామి, వచ్చే టైమైంది. ఆమె జనతా బండి ఎక్కాలనే రైలుకట్టవైపు వెళ్లిందా" అదోలానవ్వేడు. అవారా బుష్కోటు పడుచుకుర్రాడు...

"బండెక్కాలంటే స్టేషనుకు వెళ్తారు కదరా భడవ..." "ఆపాటి అర్థం చేసుకోలేవు? ఆ ఎనకాతల తోపులో యేదైనా బేరం పట్టిందేమో" సాలోచనగా ఎటో చూస్తూ ఆలోచిస్తున్న పెద్దమనిషి అన్నాడు.

"గురూ మన నలుగురికి ఒక ఛాన్సుకి... బేరం" మధ్యలో ఆపేశాడు మరి మాటాడితే బాగోదనే ఉద్దేశ్యంతో ఆ ముగ్గురితో వున్న వారి అనుచరుడు.

"చూశావా వీరాస్వామి? బయానా యిచ్చిన పెద్ద మనిషి రాలేనట్టుంది. కాలుగాలిని పిల్లిలా ఎలా తిరుగాడుతోందో" అన్నాడు అవారా బుష్కోటబ్బాయి.

"పద మనం కూడా చాటుగా అక్కడికి వెళ్లుదాం అవకాశం కలిసివస్తే ఒక ఛాన్సు" అంటూ పెదిమి చప్పరిస్తూ ముందడుగు వేశాడు పెద్ద మనిషి. అనుసరించేరు అనుచరులు. అప్పుడే స్టేషను వదిలినట్టు పెద్దపెట్టున కేకపెట్టింది జనతా బండి.

ఆమె ఒక్కసారి నలువైపులా చూసింది. తలమీద కొంగుతీసి నడుముకి బిగించింది. కన

పడని దేవుడిని మనసులో ఒక సారి స్మరించుకుని నమస్కరించింది. బండి దగ్గర పడుతున్నట్టు శబ్దం వినిపించింది ఆమె రైలు లైనుకి అడ్డంగా పడుకుంది.

"గురూ ఆత్మహత్యా ప్రయత్నంలావుంది" అంతవరకూ ఆమె చర్యలను గమనిస్తూన్న నలుగురిలో ఒకడు.

బండి వస్తున్నట్టు సూచిస్తూ వెల్తురు దగ్గర పడుతోంది ఆమె నిశ్చలమైన ధైర్యంతో రైలులైను మధ్య పడుకునే వుంది

ఛీ! ఛీ! పాడు ఆడవాళ్ళు ఊ అంటే ఉ రెట్టుకు చస్తారు. లేకపోతే రైలుక్రింద తలపెట్టే స్తారు. కాకపోతే నూతిలో పడి చస్తారు. ఎంతో సున్నితంగా ఆడవాళ్ళను సృష్టించి అంత కోపం ఎందుకు పెట్టాడా చెప్మా" అనుకున్నాడు ఆవారా బుస్కాటబ్బాయి.

మనం యిక్కడుంటే మనమే చంపేశా మన్న నింద వస్తూంది, పదండి పోదాం అన్నాడు అనుచరుడు.

ఆ సలహా పెద్ద మనిషికి వచ్చినట్టుంది "పద వీరాస్వామి పోదాం" అన్నాడు.

బండి చాలా దగ్గర పడింది. వీరాస్వామి రైలు లైనువైపు పరిగెట్టాడు. 'పిచ్చోడు చచ్చే దాన్ని తెచ్చుకుని ఏం సుఖపడతాడు. యివాళ కాకపోయినా రేపేనా చచ్చి తీరు తుంది." అంటూ ఆ ముగ్గురు వెనక్కి తిరిగి వెళ్లి పోయారు.

బలంగా ఎవరోలాగేశారు. బండి వెళ్లి పో యింది. మసక వెల్తురులో ఆమె అతని మొహం చూసింది.

"వీరాస్వామి నువ్వా" అందామె.

"అమ్మగారు మీరా" అంటూ గాభరా చెందేడతను.

"ఆమె చావలేదు కాని పరాభవం చెంద వలసి వస్తోంది. "వీరాస్వామి వారింట్లో పనిచేస్తు న్నాడు. అతని చేతికి చిక్కింది. అతను తప్ప కుండా యింటికి తీసుకు వెళ్తాడు. అత్తా మామకు జరిగినదంతా చెబుతాడు. తన గురించి వారేమనుకుంటారు వారి ఎదుట ఎలా నిల్చోగలదు. ఆమె భోరున ఏడుస్తోంది.

"పదండమ్మగారు యింటికి పోదాం...మీ కేం తక్కువని యిలాంటి పనికి తలబడ్డారు. ఇంట్లో తెలుస్తే వారెంత బాధపడతారు, చిన్నబాబుగార్కి మీరిలా చేసారని తెలిస్తే ఎంత చిన్నబుచ్చుకుంటారు."

ఆమె యింకా వెక్కి వెక్కి ఏడుస్తోంది. తనేం పాపం చేసిందని భగవంతుడిలా బాధ పెడుతున్నాడనుకుంది.

"అమ్మా చీకటి బాగా పడిపోయింది. వర్షం కూడా ఎక్కువౌతోంది. యింటికి పోదాం రండి. యిక్కడ జరిగిన సంగతి యింట్లో చెప్పనులెండి." అంటూ భరోసా యిస్తూ ఆమెను తొందర చెయ్యసాగేడు.

ఆమె అయిష్టంగానే లేచి అతని వెంట నడవసాగింది.

♦ ♦ ♦ ♦

"రా అమ్మ రా...వర్షలోఎక్కడ చిక్కుకు పోయేవోనని బెంగపడుతున్నాం తల్లీ" అంటూ వర్షంలో తడిసి వచ్చిన కోడలు విజయను ఇంట్లో తీసుకుపోయారు గౌరిదేవిగారు.

"విజయ వచ్చిందా ? అంటూ డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చేరు డాక్టరు శంకరంగారు."

ఎదురుగుండా వీరాస్వామి కనిపించాడు.

"బాబూ మీతో కొంచెం మాట్లాడాలి అలా ఆఫీసుదాకా రావాలని కోరుతున్నాను" అంటూ వీరాస్వామి అర్థించాడు. వీరాస్వామి ఆ యింటికి చాలా పాత మనిషి. ఆ యింటి మేలుకోరే ప్రథముడు. అందుకే అతని అభ్యర్థన త్రోసివేయక కారు తీసుకుని బయలుదేరారు. డాక్టర్ శంకరం గారు.

♦ ♦ ♦ ♦

విజయ బట్టలు మార్చుకుని ఏమి తినాలని లేదంటూ కొంచెం పాలుత్రాగి పడక గదిలోకి వెళ్ళి పోయింది. రెండేళ్ళబాబు హాయిగా నిదరపోతున్నాడు. నాలుగేళ్ళపాప ఆ మాట యీమాట అడుగుతూ విసిగిస్తోంది. విజయ విసిగి పోయింది ఒక్క కసురు కసిరి పాపను పడుకోపెట్టేసింది.

"తనిప్పుడేం చెయ్యాలి. కన్నతల్లి తండ్రులు కన్నా ఎంతో ఎక్కువగా చూసుకునే, అత్త మామలకు జరిగినది తెలిస్తే ఎంత బాధ పడతారు. అసలు నామాట నమ్ముతారా...వారు నమ్మినా లోకం నమ్మవద్దు. కాకులై పొడుచుకు తింటారు లోకులు

రెండు రోజులు వరసగా వాంతులైతే ఏదో వంట్లో బాగు లేదనుకుంది. కాని లేడీ డాక్టరు చెప్పింది విని హతాశురాలై పోయింది. తను తల్లి కాబోతోంది. యిదెలా సాధ్యం. కాని తన గర్భంలో రెండు నెలల పసికందు పెరుగుతున్నాడంది. తను యీ జన్మకి తల్లిని కాలేదన్న సంగతి తనతోబాటు లోకానికి అంతా తెలుసు. మరి యీనాడు యిలా సంభవించి-దేం యీ సంగతి తెలిస్తే లోకం దృష్టిలో లోకువై పోదు. అత్తమామలు. ఏమనుకుంటారు. వారి వంశానికి అప్రతిష్ట చేకూర్చేనని ఎంత బాధపడతారు. రాబోయే లోకాపవాదును తన నెత్తిని పెట్టుకుని అవమానాన్ని భరిస్తూ ఎలా బ్రతుకుతుంది. చావాలనుకున్న దాన్ని చచ్చిపోనీకుండా మళ్ళీ యీలోకంలో పడేశాడా భగవంతుడు అని బాధపడసాగింది.

* * * *

వీరాస్వామి చెప్పిన సంగతి విని ఆశ్చర్య పోయారు డాక్టరు శంకరంగారు. విజయ ఎందుకలా ప్రవర్తించినదో రెండు రోజులు అర్థం కాక మథనపడ్డా తరువాత లేడీ డాక్టరు చెప్పింది విని మండి పడ్డాడు ఆ యింటి పరువు ప్రతిష్టను మంట కలిపి వేసిందని బాధపడ్డారు. అంతలోనే శాంతించారు, ఆలోచించారు. విజయ అలాంటి పని చేసేదికాదు విజయ చిన్నతనం నుండీ తనికి తెలుసు మంచి గుణవంతురాలు, బుద్ధిమంతురాలు, అలాంటి విజయ పాడు పని చేస్తుందంటే తనెందుకు నమ్మలేక పోయాడు తన వల్ల ఏమీ తప్పులేనప్పుడు ఆత్మహత్యా ప్రయత్నం దేనికి...ప్రత్యక్ష సాక్ష్యం ఉంది, లోకం దుయ్యపడుతుంది. లేని పోని నిందలు వేస్తారు...వాటి బారి నుంచి తప్పించుకోడానికి ప్రయత్నం చేసి వుండొచ్చు.

అబ్బాయి కొద్ది రోజుల నుంచి అమెరికాలో వుంటున్నాడు పైగా తను పిల్లలు పుట్టకుండా ఆపరేషను చేయించుకున్నట్టు

అందరికి తెలుసు. మరి యీనాడు కోడలు గర్భవతిని తెలిస్తే లోకం ఊరుకోదు. దుయ్యపడుతుంది. అని బాధ పడుతున్న హృదయంలోను అతనికి ఒక మంచి ఆలోచన రానే వచ్చింది. వెంటనే ఒక ఉత్తరం తయారుచేసి అమెరికాలోని అబ్బాయికి పంపించారు. అతని నుంచి జాబు రానంతవరకూ విజయనేం అడగకుండా ఊరుకోవాలనుకున్నారు. అంతవరకూ విజయని భద్రంగా కాపాడే ఏర్పాటు చేసారు. అతని ఆలోచన సరియైనది కాకపోతే విజయని ఏమి చెయ్యాలో కూడా నిశ్చయించుకున్నారు డాక్టరు శంకరంగారు.

*    *    *    *

ఆ యింటిలో బ్రతుకు దుర్భరమైపోయింది. అందరూ తనేదో తప్పు చేసినట్టు, తనతో తప్పన్నట్టు తప్పించుకు తిరుగుతున్నారు. ఎవ్వరైనా వెళ్ళాలంటే మునుపు ఎవరూ అభ్యంతరంపెట్టేవారు కాదు, కాని, గత కొద్ది రోజులుగా అంతా చాల కట్టుదిట్టంగా వుంది. బంగారు పంజరంలో చిలక బ్రతుకైందిజీవితం. యింకా కొద్దిరోజులలో తనలో పెరుగుతున్న ప్రాణి రూపం కొట్టొచ్చినట్టు పొట్టమీద కనిపిస్తుంది. తనెవరికి ఏమి సమాధానం చెబుతుంది. తన తప్పేమీ లేదంటే ఎవరు నమ్ముతారు. వారి ఎదుట ఎలా తలెత్తి తిరుగుతుంది అని బాధ పడసాగింది విజయ.

ఆ రోజు మధ్యాహ్నం భోజనాలు అయినాక అంతా నిదుర పోయారు. విజయ తుది నిశ్చయం చేసుకుని చప్పుడు చెయ్యకుండా తన గది వదిలిపెట్టి నడవలో అడుగుపెట్టింది. నడవలో వీరాస్వామి కునికి పాట్లు పడుతున్నాడు.

అతను లేవకుండా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ పెరటిలోకి వెళ్లిపోయేదారి పట్టింది.

యింతలో పోస్టు కేక వినిపించడంతో వీరాస్వామి మేలుకున్నాడు.

"చిన్నమ్మగారు" విజయ తక్కున ఆగిపోయింది.

ధైర్యంతో "ఏం వీరాస్వామి" అంటూ అడిగింది.

యిదిగో నమ్మా ఉత్తరాలు వచ్చినాయి. నాకేమేనా ఉన్నాయేమో చూడండి.

"ఉత్తరాలు అందుకుంది."

తన పేరు మీద ఒక కవరు కనిపించింది చప్పున తీసుకుంది. అది అతని వద్ద నుంచి వచ్చింది. అంతవరకూ చేసుకున్న నిశ్చయాన్ని మరిచి పోయి ఉత్తరం అందుకుని గదిలోకి తుర్రుమంది విజయ—.

కవరు విప్పింది.

"విజ్జీ! తల్లివి కాబోతున్నావు కదూ!" అదిరి పడింది. మళ్ళీ చదవసాగింది. నాకు తెలుసు లే నీవా సంగతి తెలుసుకుని చాలా గాభరా పడి వుంటావు కదూ. "నేనెంతో సంతోషిస్తున్నాను. అసలు సంగతి నాకు తెలుసులే... ముందు నాకు పాప, తరువాత నీకు బాబు, మళ్ళీ నాకు పాప కావాలి మరిచిపోకు. ఆరోగ్యం జాగ్రత్తా...! మరి చదవ లేకపోయింది." ఆనందంతో వుక్కిరి బిక్కిరై పోయింది.

*    *    *    *

"మీరు చెప్పినట్టుగా యిక్కడ డాక్టర్ని

(తరువాయి 28 పేజీలో)

"సరే, మరైతే రేపు తప్పకుండా రాండి. ఇవ్వాళ ఇంక మనం ఇంటికి వెళ్ళవలసిన వేళయింది. చీకటిపడబోతున్నది'' అని ఆ పిల్లవాడు అన్నాడు. ఆ గొంతుకలో ఎక్కడా తొట్రుపాటు అన్నది లేదు.

ఆ మర్నాడు తెలతెలవారేటప్పటికల్లా నేను సరిగ్గా మంచుకు తడిసి ముద్దయి ఆ చోటుకొచ్చి వాలాను. ఆ చెట్ల పొదలను, చిరు చీకట్లను దూసుకొని ఆ బయలులోకి వచ్చి, ఆ పిల్లవాడి రాకకోసం నిరీక్షిస్తున్నాను. ఆ దారిలో ఆ పిల్లవాడికి వున్న నమ్మిక, నన్ను నిజానికి కదలించివేసింది. ఆ దారి బాగు చేస్తే అక్కడి రహదారితో కలుస్తుంది. ఆ చిరు పొదలు, కొండ రావి చెట్లు, ఏస్పెన్ చెట్లు ఆ తోపు దాటిపోతే మళ్ళీ ఆ బాటపైకి తిరుగుతుండటం, ఆ మలుపు కనుపిస్తుంది. పైకి పొడుచుకొని వచ్చే ఆ గులకరాళ్లే దారికి గుర్తు.

ఆ పిల్లవాడి కోసం ఎదురుచూస్తూ ఆలోచిస్తుంటే ఊహాలు ఉప్పెనలా మరీ నన్ను కదలించి వెయ్యసాగాయి.

చూడగా చూడగా ఎంతకూ ఆ పాడుబడ్డ దారి నా కంట పడనే లేదు. ఆ చెట్లు, ఆ పరిసరాలు. ఆ పొదలు, నిన్న నాకు కనిపించిన ఆ కొవ్వొత్తుల దీపాలు అన్నీ, నిన్న నాకు కనుపించినట్టుగానే ఉన్నాయి. ఆ అడవి మొత్తం బాగా చీకటి పడేదాకా గాలించి చూశాను ఆ పిల్లవాడికోసం, ఆకటితో, అలసటతో యింక అడుగు ముందుకు పడేట్టుగా లేదు కూడా. ముండ్లు విరిగి, మంచు మీద నడిచి నడిచీ నా కాళ్ళు మాంసపు ముద్దలయినాయి. ఎంత వెతికినా ఆ పిల్లవాడు నాకు కనిపించలేదు.

అక్కడి పాడుబడ్డ దారి ఎంత వెతికినా నాకు చిక్కలేదు. బండ్లు నడిచిన చాళ్లూ ఎక్కడా, వాటి జాడ కూడా దొరకలేదు. ఆ తరువాత కొన్ని సంవత్సరాలే గడిపొయ్యాయి. ఆ సంఘటనను నేను ఇంకొక విధంగా అన్వయించుకుంటూ వచ్చాను. నా మనసులో అనేక దార్లన్నీ కలిసిపోసాగాయి. అదొక పెద్ద కూజాలే అయింది. దగ్గరివాళ్ళు, ఆత్మీయులే కాదు, నాకు జ్ఞాపకం లేనివాళ్ళు ఎంతోమంది యీదారుల నడువసాగారు. ఈ రోడ్లను నేను బాగుచేస్తూ వచ్చాను. ఆ రోడ్లకూ నేను కావలని వచ్చాను. వాటిని నేను నిర్లక్ష్యం చెయ్యటమన్నది జరుగలేదు.

(10వ పేజీ తరువాయి)

సంప్రదించాను. మీ ఊహ సరియైనదే. ఆపరేషన్ సక్సెస్ కాలేదు. విజయని గాభరా పడకుండా చూడండి...పాపం పిచ్చిది ఆ విషయం తెలిసి ఎంత బాధపడుతోందో ఏమో...! యింతకీ మీకు మనవలు పుట్టాలన్నది ''దైవ నిర్ణయమైతే ''మనమేం చెయ్యగలం' అని ఉత్తరాన్ని చదువుకున్న డాక్టరు శంకరం గారు, గౌరీదేవి లెంతో సంతోషించారు.

* * * *

చిన్నగా వర్షం పడుతోంది. పాప బాబు నడవలో ఆడుకుంటున్నారు. డాక్టరు గారు పేపరు చదువుకుంటున్నారు. గౌరిదేవి వంటయింట్లో ఏవో పనులు పురమాయిస్తున్నారు. వీరాస్వామి గేరేజిలోని కారును శుభ్రం చేస్తూ ఏవో పదాలు పాడుకుంటున్నాడు.

ఆమె...ఆ గదిలో...ఏవో తియ్యాటి తలపులతో ఉక్కిరిబిక్కిరౌతూ తియ్యని బాధను వంటిగానే అనువిస్తోంది.


## కథాంజలి

[కథల మాస పత్రిక]

స్థాపితము 1938

*

విడి ప్రతి ... 25 పై.

సంవత్సర చందా ... రూ 4-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, మరియు స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరుకుతుంది.